# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 44 పేజీలు - 6 మంగళవారం 07 జనవరి 2025

## 9న విచారణకు హాజరు కావాలి

**- కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు**

**తొలిఅక్షరం/హైదరాబాద్, జనవరి 06:** ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గచ్చిబౌలి ఓరియన్ విల్లాకు వెళ్లిన ఏసీబీ అధికారులు.. ఈ మేరకు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలంటూ ఏసీబీ అధికారులు ఇప్పటికే ఒకసారి కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. విచారణ నిమిత్తం ఇవాళ ఉదయం కేటీఆర్.. ఏసీబీ ప్రధాన కార్యాలయానికి వచ్చారు. అక్కడ తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనతో పాటు న్యాయవాది వస్తే నష్టమేంటని ప్రశ్నించారు. దీంతో రోడ్డుపైనే తన స్పందనను రాతపూర్వకంగా ఏసీబీ అధికారులకు అందజేశారు. హైకోర్టు తీర్పు తర్వాత చట్టప్రకారం ముందుకెళ్లాలని అందులో పేర్కొన్నారు.

# మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

- అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా
- అభివృద్ధి కోసం ముందుకు వెళ్లడమే ధ్యేయం
- ఓల్డ్ సిటీ కాదు..ఒరిజినల్ సిటీ అన్న రేవంత్
- రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్‌కు ప్రారంభోత్సవం



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి6:** ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరాలు 2లో

## త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం : ప్రధాని మోదీ



**తొలిఅక్షరం/హైదరాబాద్, జనవరి 06:** భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, వివరాలు 2లో

## బీజేపీ, కాంగ్రెస్‌కు కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది : కేటీఆర్



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి6:** గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న వివరాలు 2లో

# చైనా విజృంభణతో భారత్ అప్రమత్తం

- బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు హెచ్‌ఎంపీవీ వైరస్..
- శ్వాసకోశ వ్యాధుల మాదిరే ఉంటుందని వెల్లడి
- ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కేంద్ర ఆరోగ్య శాఖ
- కోవిడ్ ప్రోటోకాల్ పాటించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ సూచన




**తొలిఅక్షరం/న్యూఢిల్లీ/హైదరాబాద్,జనవరి 06:** చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ విజృంభిస్తోన్న వార్తలు వస్తోన్న నేపథ్యంలో.. భారత్‌లోనూ ఈ కేసులు వెలుగు చూడటం కలవరపాటుకు గురిచేస్తోంది. దీనిపై స్పష్టతనిచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ.. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్‌ఎంపీవీ ఇప్పటికే వ్యాప్తిలో ఉందని తెలిపింది. మిగతా శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. అయితే కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటిస్తేమంచిదని సూచించింది. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా మాదిరి వ్యాధులు లేదా తీవ్ర శ్వాసకోశ వ్యాధులు అసాధారణ రీతిలో ఏమీ లేవని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది. 'ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే హెచ్‌ఎంపీవీ ఉంటుంది. సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయి. చిన్నారుల్లో, వివరాలు 2లో

# బిఆర్ఎస్ శకం ముగిసింది

- వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం




**తొలిఅక్షరం/ఆదిలాబాద్,జనవరి6:** తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్‌నే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు పగటి కలలు కంటున్నార న్నారు. తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాల నలో దోపిడీకి అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చే పనిలో ఉన్నట్లు చెప్పు కొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతు న్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ-కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడు తున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచ ంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వి నియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌ స్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరి ట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బం ది పడతారు.' అని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య

## 3,35,27,925

**- వివరాలు వెల్లడించిన తెలంగాణ ఎన్నికల సంఘం**




## మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కేసు

**గురువారానికి వాయిదా వేసిన ధర్మాసనం**



**తొలిఅక్షరం/న్యూఢిల్లీ,జనవరి 06:** జర్నలిస్టుపై దాడి కేసులో సినీ నటుడు మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను అత్యున్నత న్యాయస్థానం సుప్రీం వాయిదా వేసిం ది. సోమవారం మోహన్ బాబు బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మా సనం విచారణ చేపట్టింది. అయితే సీనియర్ న్యా యవాది ముకుల్ రోహత్గీ అందుబాటులో లేకపోవడంతో మోహన్ బాబు తరఫు న్యాయవాది ధర్మాసనాన్ని పాస్ ఓవర్ కోరారు. అయితే ఇందుకు న్యాయమూర్తులు అంగీకరించ లేదు.

వివరాలు 2లో

# రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

- సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం
- వరంగల్‌లో ఎలక్ట్రిక్ల బస్సులకు మంత్రుల ప్రారంభం
- ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్న మంత్రి పొంగులేటి



**తొలిఅక్షరం/వరంగల్,జనవరి6:** రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే వివరాలు 2లో

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెట్టుబడి సాయం

- వ్యవసాయ భూములకే సాయం.. మంచి నిర్ణయం
- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కితాబు



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి6:** ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెట్టుబడి సహాయం పెంచడానికి ధైర్యం కావాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వడం మంచి నిర్ణయమని అన్నారు. రేవంత్ ప్రభుత్వ పనితీరుపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. తనకు ఫార్ములా రేసుల గురించి ఎలా తెలుస్తుందన్నారు. వివరాలు 2లో

## త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం : ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టి విటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధు నికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేం డ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 3,35,27,925

### - వివరాలు వెల్లడించిన తెలంగాణ ఎన్నికల సంఘం



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి6:** పంచాయతీల ఎన్నికలకు షెడ్యూల్ రాకముందే అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. సవరించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,35,27,925 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 1,66,41,489 మంది, మహిళా ఓటర్లు 1,68,67,735 మంది, థర్డ్ జండర్ ఓటర్లు 2,829 మంది ఉన్నట్లు తెలిపారు. అలాగే యువ ఓటర్లు (వయస్సు 18–19 సంవత్సరాలు) 5,45,026 మంది, సీనియర్ ఓటర్లు (వయస్సు 85, అంతకంటే ఎక్కువ) 2,22,091 మంది, ఓవర్సీస్ ఓటర్లు 3,591 మంది, ఖచిఆ ఓటర్లు 5,26,993 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. 18 నుంచి 19 సంవత్స రాల వయసున్న ఓటర్లు – 5,45,026, 85 సంవత్సరాలు దాటిన సీనియర్ ఓటర్లు – 2,22,091, ఎన్ఆర్ఐ ఓటర్లు – 3,591, ప్రత్యేక ప్రతిభావంతులు ఓటర్లు – 5,26,993 మంది ఉన్నారు. శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది, అత్యల్పంగా భద్రాచలంలో 1,54,134 ఓటర్లు ఉన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో దారుణం

### - సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య

**తొలిఅక్షరం/సంగారెడ్డి, జనవరి 6 :** సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. సందీప్, కీర్తి అనే దంపతులు కుటుంబ కలహాలతో విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెట్టుబడి సాయం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థమైందని తెలిపారు. ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. ఆర్థిక పరిస్థితి వల్ల చేయలేకపోతున్నామని ప్రజలకు వివరిస్తే అర్థం చేసుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేదని చెప్పారు. దళితులకు మూడు ఎకరాల భూమి విషయంలో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు. జైపాల్ రెడ్డి పేరు పెట్టడానికి కొందరు వ్యతిరేకించడం సరైంది కాదని చెప్పారు. నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వాలు ఇప్పటిదాక లేవు అని తెలిపారు. సేద్యయోగ్యమైన భూములకే పెట్టుబడి సహాయం ఇవ్వాలని తాను కూడా సూచించానని అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, గుట్టలకు, రోడ్లకు రైతుబంధు తొలగించాలని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. తమపై అక్రమ కేసులు పెడుతున్నారని అంటున్న వాళ్లే ప్రభుత్వానికి గ్రిప్ రాలేదు అంటున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలపై కమిషన్లు వేసి ఆరు నెలలే అయింది. అప్పుడే రిజల్ట్ ఎలా వస్తుందని అన్నారు. ఏపీ ప్రభుత్వంపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. టీటీడీ దర్శనాలకు తెలంగాణ ప్రజాప్రతినిధుల లెటర్స్ అనుమతించినందుకు ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఒక ప్రభుత్వం ఆపిన పక్రియను కొత్త ప్రభుత్వం అనుమతివ్వడం అభినందనీయమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## చైనా విజృంభణతో భారత్ అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

వృద్ధుల్లో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది' అని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ పేర్కొన్నారు. సీజనల్ శ్వాసకోశ సంబంధిత కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి, పడకలు, ఇతర వసతులతో భారత్ లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. శీతాకాలంలో అవసరమైన జాగ్రత్తలు వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు జన్యు పరివర్తన జరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొనడం మినహాయించి హెచ్ఎంపీవీ వైరస్ గురించి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని ఐసీఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామన్ గంగాఖేడ్కర్ ఓ మీడియా సంస్థతో చెప్పారు. ప్రస్తుత రకం వైరస్‌తో ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు. హ్యూమన్ మెటానిమోవైరస్ అనేది ఇదివరకే తెలిసిన వైరస్. ప్రపంచవ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లలో 12శాతం వరకు ఇదే కారణమవుతోందని అంచనా. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ని పోలి ఉండే ఈ వైరస్.. ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల మాదిరిగానే కనిపిస్తుంది. తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వాళ్లలోనే ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఆసుపత్రిలో చికిత్స అవసరం అవుతుంది. సాధారణంగా 11ఏళ్ల చిన్నారుల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. తొలిసారిగా దీనిని 2001లో నెదర్లాండ్స్‌లో 28 మంది చిన్నారుల్లో గుర్తించారు. ఈ క్రమంలో దేశంలో అత్యున్నత మెడికల్ బాడీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్‌ఫ్లూఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది. ఈ వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హెచ్ఎంపీవీ వ్యాప్తి ట్రెండ్‌ను ఈ ఏడాది అంతా ఐసీఎంఆర్ ట్రాక్ చేస్తుందని వివరించింది. హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. 'నమస్కారం ముద్దు, హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి. తరుచుగా సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జన సమూహాలకు దూరంగా ఉండాలి.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. జలువు, దగ్గు విపరీతంగా ఉంటే.. తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

## మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటి అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది.. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రో శంషాబాద్‌కు తీసుకెళ్తున్నాం.' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

## తెలంగాణలో రైల్వే నెట్ వర్క్ విస్తరణకు కేంద్రం ప్రాధాన్యతనివ్వాలి: ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి6:** భౌగోళికంగా ఉత్తర, దక్షిణ ప్రాంతాలను కలుపుతున్న తెలంగాణా రాష్ట్రం రైల్వే కనెక్టివిటీలో మాత్రం పదో స్థానంలో ఉందని, జిల్లాలు, గ్రామాలను కలుపుతూ నెట్ వర్క్ ను మరింత విస్తరించేందుకు కేంద్రం చొరవ చూపాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారులి. 'చర్లపల్లి రైల్వే టెర్మినల్' ప్రారంభోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయన హాజరై ప్రసంగించారు. వెనకబడిన రాజస్థాన్ రాష్ట్రంతో పోలిస్తే ఇక్కడి నెట్ వర్క్ అందులో సగం మాత్రమే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. 'అభివృద్ధి, తలసరి ఆదాయంలో తెలంగాణ వేగంగా దూసుకెళ్తుంది. కానీ.. రైల్వే నెట్ వర్క్ విషయంలో మాత్రం చాలా వెనుకబడి ఉంది. ఈ పరిస్థితి మారాలి. కొత్త రైల్వే లైన్లను ఏర్పాటు చేయాలి. అలాగే ప్రస్తుతమున్న రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చొరవ చూపాలి' అని కోరారు. అత్యాధునిక హంగులతో కూడిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు.రాబోయే రోజుల్లో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్ల కంటే చర్లపల్లిలో ఎక్కువ రద్దీ ఉండే అవకాశముంది. ప్రయాణీకులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇక్కడ అప్రోచ్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. ఈ విషయంలో కేంద్రం.. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి. ఇందుకు ప్రత్యేక గ్రాంట్ ను మంజూరు చేయాలి' అని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీజీఐఐసీ ఈడీ పవన్ కుమార్, సీఈ శ్యాం సుందర్, జోనల్ మేనేజర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్‌కు కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

దుష్ప్రచారమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఫార్ములా–ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావిం చారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.

## రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్దిదారులకు అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర పక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం అని అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ. 12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ. 12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు రూ. 2 లక్షల రుణమాఫీ చేశాం అన్నారు. సన్న వడ్లు పండించిన రైతన్నలకు రూ. 500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడిపై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.

## మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో కేసు విచారణను గురువారానికి వాయిదా వేశారు. కొద్దిసేపటి తర్వాత సుప్రీంకోర్టు వద్దకు ముకుల్ రోహత్గీ చేరుకున్నారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ససేమిరా అన్న ధర్మాసనం.. గురువారానికి కేసు విచారణను వాయిదా వేసినట్లు తెలిపింది. గత సంవత్సరాంతంలో మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో వివాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించింది. ఆస్తి పంపకాల్లో తేడాలు రావడంతో మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య వివాదం చెలరేగింది. ఈ వివాదంలో మోహన్ బాబు, విష్ణు ఒక సైడ్ ఉండగా.. మనోజ్ మాత్రం మరో సైడ్ అయిపోయారు. ఈ నేపథ్యంలో విష్ణు, మనోజ్ మధ్య తీవ్ర గొడవలు చోటు చేసుకున్నాయి. ఇద్దరూ పెద్దఎత్తున బౌన్సర్ల పెట్టి మరీ ఘర్షణకు దిగారు. అయితే డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ జల్‌పల్లిలోని తన నివాసంలోకి మనోజ్‌ను రానీయకుండా మోహన్ బాబు ఆపేశారు. అదే ఇంట్లో తన కుమార్తె ఉండడంతో మనోజ్ పెద్దఎత్తున తన అనుచరులు, జర్నలిస్టులతో ఇంట్లోకి ప్రవేశించేందుకు యత్నించారు. గేట్లు బద్దలు కొట్టి మరీ లోపలికి వెళ్లారు. గేట్లు బద్దలు కొట్టుకుని మనోజ్ ప్రవేశించడంతో మోహన్ బాబు ఇంటి నుంచి బయటకు వచ్చారు. ఇదే సమయంలో ఓ టీవీ ఛానల్‌కు చెందిన జర్నలిస్టు ఆయన్ను ప్రశ్నించేందుకు ప్రయత్నించారు. దీంతో ఆగ్రహించిన మోహన్ బాబు.. రిపోర్టర్ వద్ద ఉన్న మైక్ లాక్కొని అతడిపైనే దాడి చేశారు. దీంతో జర్నలిస్టు తలకు తీవ్రగాయాలు అయ్యాయి. ఘటనపై బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

# నెక్కొండ మాజీ జెడ్పిటిసి బక్కి కవిత-అశోక్‌లను పరామర్శించిన సొంటి రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల మాజీ జడ్పిటిసి భక్కి కవిత –అశోక్ తండ్రి ఉల్లేరావు చిన్న సమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుమారులు ఉల్లేరావు సదానందం,యాదగిరి,సతీష్ ల ను పరామర్శించిన, టీపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బరెడ్డి,మెట్టు నర్సింహా రెడ్డి, కుసుమ చెన్నకేశవులు,ఆవుల శ్రీనివాస్,షైక్ షబ్బీర్,ఎండీ అన్వర్, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,నరేష్ బక్కి,రామరపు రాము తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో బిజెపి ప్రధాన కార్యదర్శి పుట్టినరోజు వేడుకలు

**-మండల అధ్యక్షులు నాయిని అశోక్**



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 6:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యువ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ బిజెపి మండల అధ్యక్షులు నాయిని అశోక్,సీనియర్ నాయకులు దామరచర్ల రామారావు, శ్రీరంగం శ్రీనివాస్, తాళ్లూరి లక్ష్మయ్య,శ్రీరంగం సంపత్,రాంపల్లి రాజగోపాల్,లావుడియా శ్రీనివాస్,గూగులోత్ మైబు,సంపత్ రావు,కుడికాల సుధీర్,బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెక్కొండ మండల విలేకరి పుట్టిన రోజు వేడుకలకు హాజరైన సొంటి రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ప్రజా జ్యోతి దినపత్రిక విలేఖరి భోల్ల రంజిత్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా స్వీట్ తినిపించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట టి పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,ఈ కార్యక్రమం లో నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, గట్ల వరుణ్, నెక్కొండ మండల తొలిఅక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్ తరఫున బోల్ల రంజిత్ మిత్రునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ పుట్టినరోజు వేడుకలలో విలేకరి మిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కుంగ్ ఫు పోటీల్లో షాద్ నగర్ ఆక్సిఫోర్డ్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 06:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని కుంట్ల రామిరెడ్డి గార్డెన్లో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ అధ్యర్యంలో జరిగిన 38 వ ఆల్ ఇండియా లెవల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ 2025 టోర్నమెంట్ లో షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఆక్సిఫోర్డ్ హై స్కూల్ విద్యార్థులు పోటీల్లో పాల్గొని కథాస్ విభాగా ల్లో ఎండీ ఫారియా అద్భుతమైన ప్రదర్శన కనబర్చి సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం రిజ్వన్, సన్ విద్యార్థిని సన్మానించి అభినందించారు.అన్ని మాస్టర్ రాజు మీడియాకు తెలిపారు.




# కుంగ్ ఫు పోటీల్లో అద్భుతమైన ప్రదర్శన కనబర్చిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు

- సినీ హీరో సుమన్ చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేత





**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి06:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని కుంట్ల రామిరెడ్డి గార్డెన్లో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ మాస్టర్ సాయినాథ్ అధ్యర్యంలో జరిగిన 38 వ ఆల్ ఇండియా లెవల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ 2025 టోర్నమెంట్ లో షాద్ నగర్ పట్టణానికి చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో విద్యార్థులు పోటీల్లో పాల్గొని కథాస్, స్పైరింగ్ విభాగా ల్లో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ గెలుపొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సినీ హీరో సుమన్ పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్ లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో అమ్మాయిలు, చిన్నపిల్లలు దృడంగా తయారు కావాలంటే కుంగ్ ఫు, కరాటే నేర్చుకోవాలని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కావాలని అన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**తొలి అక్షరం/పెద్దవంగర జనవరి 6:** పెద్దవంగర మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారి, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి 12 వేల రూపాయల లాంటి పథకాలను జనవరి 26 నుండి ప్రారంభిస్తామని చెప్పిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని కూడా ప్రజలకు చేరే విధంగా కార్యక్రమాలను చేపడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు ఇలాంటి ప్రజా ఆమోదయోగ్యమైన పథకాలను ఎవరు ప్రవేశపెట్టలేరని, ప్రజాపాలనలో పథకాలను అమలు చేస్తున్న ఘనత ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రమే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ నాయక్, ముత్యాల పూర్ణచందర్, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, అనపురం శ్రీనివాస్, జాటోత్ వెంకన్న, వేణు, దాసరి శ్రీనివాస్, సతీష్, దుంపల శ్యామ్, నెహ్రూ నాయక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ మాంటిసోరి విద్యార్థుల విజయకేతనం

- జిల్లా స్థాయి కబడ్డీ,మరియు జాతీయ స్థాయి కరాటే విజేతలకు ఘన సన్మానం
- విద్యార్థులను,వ్యాయామ, ఉపాధ్యాయున్ని అభినందించిన చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి

**తొలి అక్షరం/నర్సంపేట, జనవరి 6:** నర్సంపేట పట్టణంలోని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన,వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ సబ్ జూనియర్ బాల బాలికల క్రీడా పోటీల్లో భాగంగా బాలికల విభాగంలో ప్రథమ,మరియు తృతీయా బహుమతి గెలుపొందిన నర్సంపేట జోన్ టీమ్.ఈ సందర్భంగా నర్సంపేటజోన్, టీమ్,కిప్రాతినిధ్యం వహించిన మాంటి స్సోరి హై స్కూల్ విద్యార్థిని సమీర మరి యు,విద్యార్థివినయ్, అదేవిధంగా జాతీయస్థాయి, కరాటేపోటీలలో 6,11,12సంవత్స త్సరాల బాలికల కటాస్ విభాగంలో పెండ్యాల హన్సిక,బి.స్నిగ్ధ నయన గోల్డ్ మెడల్ సాధించగా,సాయి దీప్తి సిల్వర్ మెడల్ సాధించారు,6సంవత్సరాలబాలిక ల కటాస్ విభాగంలో కూసతన్మయి, వెండి పథకంసాధించినసందర్భంగా,షీల్డ్,సర్టిఫికెట్ లతోవారిని సత్కరించరించినపాఠశాల చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి,డైరెక్టర్, రజినిపాపిరెడ్డి,పాఠశాలప్రధానోపాధ్యాయులు కుంభం.రాజా పాపిరెడ్డిలు. విద్యార్థులను మరియు,పి.ఈ.టి ఉపాధ్యాయుడు,కుంట. విజేందర్ లను అభినందించి.శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది. అంతే కాకుండా ఎర్ర జగన్ మోహన్ రెడ్డి చైర్మన్, మాట్లాడుతూ. విద్యార్థులకు కేవలం విద్య అందించడం లక్ష్యంగా,కాకుండా సామాజిక,స్పోర్ట్స్, కల్చరల్,సాంస్కృతిక, కార్యక్రమాలతో విద్యార్థుల యొక్క ప్రతిభ పాటవాలను వారి అభి రుచులకు అనుగుణంగా తీర్చిదిద్దతు ఉన్నతంగా మార్చడానికి సరైన శిక్షణ కేంద్రంగా మా పాఠశాల ఉపాధ్యాయుల పనితీరుఉంటుంది అని తెలియజేశారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పెండ్యాల రమేష్,కుస బిక్షపతి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుసామ్యూల్ మోరిస్, బోనగిరి సుధాకర్,గన్నోజు.ప్రవీణ్, రమేష్,రాధిక, సుస్మిత,మమత, మౌనిక, లావణ్య, రజిత,జయంతి తదితర ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.





# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు ధర్నా



**తొలి అక్షరం/పెద్దవంగర జనవరి 6:** మండల కేంద్రంలొ అంబేద్కర్ సెంటర్ లొ జరిగిన రైతు ధర్నా కార్యక్రమం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రము లొ రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం ఎ.రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని అన్నారురుణమాఫీ చేస్తానని రైతు భరోసా ఎకరంకి 15 వేలరూపాయలు ఇస్తానని గద్దెకెకిన రేవంత్ రెడ్డి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలిపారు. వరంగల్ లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్ హామీని అమలు చేయాలని డిమాండ్ చేసారు రైతులతో కలసి నిరసన ధర్నా చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫాక్స్ చైర్మన్ పాలకుర్తి యాదగిరి రావు. మండల పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీరాం సంజయ్.ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న.మండల బిఆర్ఎస్ నాయకులు దుంపల సమ్మయ్య. సుధగని మనోహర్.వేముల రఘు.రసాల సమ్మయ్య. మాజీ సర్పంచ్లు చింతల భాస్కర్.ధరవత్ రాజేందర్.గుగులోతూ పటేల్.నాయక్ నూనవత్ బాలు. నాయక్ జటోతూ హేమని. ధరావత భీమా నాయక్. గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేరు కృష్ణమూర్తి. నిమ్మల విజయ. ఆరుట్ల వెంకట్ రెడ్డి. పులిగిల్ల కుమారస్వామి.జోటోతు కిషన్. జాతీతూ శ్రీను.కుక్కట్ల వీరన్న.కసాని కుమార్. మాజీ ఎంపీటీసీలు పసులేటి వెంకటరామయ్య. పులిగిళ్ళ పూర్ణచందర్.ఎర్ర.వెంకన్న. జాతీతు వెంకన్న.మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్. మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రసాని రామ్మూర్తి. కూతురు అనుదీప్. మాజీ యం.శ్రీనివాస్ శక్రు.నాయకులు కే.చంద్రబోస్. గిరిగాని రవి.బోల్లు సతీష్. కుమారస్వామి.ఎండి ఇమామ్. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక భిక్షపతి.నాయకులు సొమ్మర్సయ్య.పరుషరములు. యకయ్య.రాములు నారాయణ. యకయ్య స్వామి కొమురయ్య తేజ్య.రమేష్ సక్రు నాయక్.దేవేందర్‌లు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- శ్రీ కాళికాదేవి అమ్మవారిని దర్శించుకున్న షాద్ నగర్ మిత్ర బృందం



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి06:** తాండూర్ పట్టణం శ్రీ కాళికాదేవి అమ్మవారిని షాద్ నగర్ పట్టణానికి చెందిన మిత్రబృందం ప్రత్యేకంగా దర్శించుకున్నారు. సోమవారం శ్రీ కాళికాదేవి అమ్మవారి దేవాలయంలో ఈవో నరేందర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి.మోహన్ రెడ్డి, ఆగిర్యాల మాజీ డిప్యూటీ సర్పంచ్ ఏ రెడ్డి చక్రం రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, సీనియర్ జర్నలిస్ట్ వి.మల్లికార్జున్ నాయక్ అమ్మవారిని దర్శించుకున్నారు.వేద పండితులు విజయ్ పంతులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఈఓ నరేందర్ వారికి శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారి దయవల్ల ప్రతి ఒక్కరూ శుభ సంతోషాలతో ఉండాలని వారు కోరారు. శ్రీ కాళికాదేవి అమ్మవారు ఎంతో మహత్యం కలదని అమ్మవారిని దర్శించుకుంటే ఎంతో పుణ్యఫలం దక్కుతుందని అదేవిధంగా కోరుకున్న కోరికలు తీర్చే అమ్మవారుగా ఎంతో ప్రాచుర్యం కలదని వారన్నారు. అమ్మవారి దయతో అందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వారు కోరారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలో కొందుర్గు కుంగ్ ఫూ విద్యార్థుల ప్రతిభ



**తొలి అక్షరం/కొందుర్గు, జనవరి06:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని కుంట్ల రామిరెడ్డి గార్డెన్లో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ అధ్యర్యంలో జరిగిన 38 వ ఆల్ ఇండియా లెవల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ 2025 టోర్నమెంట్ లో కొందుర్గు న్యూ మంక్స్ కుంగ్ విద్యార్థులు పోటీల్లో పాల్గొని కథాస్ విభాగంలో అనునాయ, వేదాంషా, సుశాంత్, హర్షవర్ధన్ గౌడ్ గోల్డ్ మెడల్స్ సాధించారు. స్పైరింగ్ విభాగంలో ఆప్రేనాద్, వైష్ణవి, అసద్ హైమత్ ఎండీ నహీద్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చి సిల్వర్ మెడల్ సాధించింది. అదే విధంగా ఆర్గెనేజర్ మాస్టర్ సాయినాథ్ మాస్టర్ రమేష్‌ని మెమెంటో శాలువాతో ఘనంగా సత్కరించారు. మాస్టర్ రమేష్ మాట్లాడు తూ ఈ రోజుల్లో అమ్మాయిలు దృఢంగా తయారు కావాలంటే కుంపు కరాటే నేర్చుకోవాలి అని అన్నారు.

# రైతులకు సంకెళ్లు వేసినోళ్ళు రైతుల కోసం ధర్నాల...

**• బిఆర్ఎస్ హయాంలో రైతు బంధు పేరిట ప్రజాధనం దుర్వినియోగం చేశారు • చెట్లకు గుట్టలకు రోడ్లకు కూడా రైతుబంధు ఇచ్చారు • బిఆర్ఎస్ పార్టీ టక్కు టమారా విద్యలు ప్రజలు నమ్మరు • అప్పుడు లిక్కర్ దందా చేసిన లిక్కర్ రాణి • ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకుంది • బిఆర్ఎస్ టక్కు టమారా విద్యలను తెలంగాణ ప్రజలు నమ్మరు • షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ • ధర్నాలకు సిద్ధమవుతుంది రైతులు కాదు బిఆర్ఎస్ ముసుగులో ఉన్న గూండాలు**




**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి06:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో స్వేచ్ఛ సమానత్వంతో ప్రజలు జీవిస్తున్నారని సుఖశాంతులతో ఉంటున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ అయితే పదేళ్ళు రాష్ట్రాన్ని బిఆర్ఎస్ కల్వకుంట్ల కుటుంబం అప్పుల పాలు చేసిందని రాష్ట్రంలో గడ్డు పరిస్థితి ఉన్న కేబినెట్లో తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు రైతులకు 12,000 రూపాయలతో రైతు భరోసా ఇవ్వడం హార్శించదగ్గ విషయమని గతంలో రైతుబంధు పేరిట గుట్టలకు పుట్టలకు రోడ్లకు అమెరికాలో ఉన్న ఎన్నారైలకు కూడా కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు రైతులకు రుణమాఫీతో పాటు వ్యవసాయం చేసే రైతన్నలకు రైతుబంధు రైతు భరోసా ఇస్తున్నామని ఇది రైతుల సమక్షంలోనే మేధావులతో అధికారులతో ప్రజాభిప్రాయం సేకరణ నిర్వహించి తీసుకున్న నిర్ణయం అన్నారు రైతుల ముసుగులో కొందరు బిఆర్ఎస్ కార్యకర్తలు చేస్తున్న ధర్నాలని అన్నారు ఇక ప్రస్తుతం పదైల్లో రాష్ట్రాన్ని వందల కోట్ల రూపాయలతో అప్పుల పాలు చేసి భ్రష్టు పట్టించిన లిక్కర్ రాణి మరో వేషంతో ఇప్పుడు బీసీ నీనాదం ఎత్తుకుందని ఎక్కడ కూడా 10 ఏళ్లలో బీసీల గురించి మాట్లాడలేదనీ అన్నారు బిసిలపై ప్రేమ ఉంటే మీ పార్టీకి అధ్యక్షుడుగానో వర్కింగ్ ప్రసిడెంట్ గానో ఎన్నుకోండి చూద్దామన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి రాష్ట్ర కో ఆర్డినేటర్ పి.రఘు కొంకల్ల చెన్నయ్య పట్టణ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, బసవప్ప, లింగారెడ్డిగూడెం అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

**• ఎన్నికలకుముందు ఎకరానికి 15 వేలు ఇస్తామని ప్రచారం**

**• కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్నది 15 వేలు.. ఇస్తున్నది 12 వేలు**

**• ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని చెప్పుకొన్న ఖర్గే, రాహుల్, ప్రియాంక**



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి06:** తప్పుడు హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇస్తామన్న ఏ హామీని కూడా అమలు చేయడం లేదని బిఆర్ఎస్ నాయకుడు కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. పార్టీ పిలుపుమేరకు ఈరోజు రైతు దీక్ష కార్యక్రమంలో దీక్ష కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నాయకులతో కలిసి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడు అసలు విషయం బయటపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పంట సీజన్‌కు 6వేలు మాత్రమే ఇవ్వగలమంటూ ప్రకటన అది కూడా 'సాగు యోగ్యమైన భూమి'కే ఇస్తామన్న సీఎం సాగు యోగ్య భూమి అంటే ఏమిటో స్పష్టతనివ్వని సర్కార్ రుణమాఫీ, బోనస్ అనుభవాలతో బెంబేలెత్తుతున్న రైతులుఇంకో ముసుగు తొలగిపోయిందని గ్యారెంటీలన్నీ గాల్లో మూటలేనని మరోసారి తేలిపోయిందని అన్నారురైతులను నట్టేట ముచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఇప్పుడు అప్పు గుర్తుకొచ్చిందా అని ఎద్దేవా చేశారు రైతులకు రైతు భరోసా పెంపు హామీ ఇచ్చినప్పుడు అప్పు గుర్తుకు రాలేదా, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామన్నప్పుడు అప్పు గుర్తుకు రాలేదా, ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నప్పుడు అప్పు గుర్తుకు రాలేదా, పెన్షన్లు పెంచి ఇస్తామన్నప్పుడు అప్పు గుర్తుకు రాలేద అని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. త్వరలో రైతు భరోసా అమలు చేస్తామని చెప్తున్నారు తదనంతరం లోకల్ బాడీ ఎలక్షన్స్ వస్తాయి. ఎన్నికలు అయిపోగానే రైతు భరోసా కార్యక్రమానికి మంగళం పాడతారని అన్నారు. తెలంగాణలో ఎంతమంది దేవుళ్ళు ఉన్నారో అందరి మీద ప్రమాణం చేసి చెప్తున్నాను ఆగస్టు 15 వరకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు ఇప్పటివరకు చేశారా అని ఎద్దేవా వృద్ధులకు నెలకు 6000 రూపాయలు, ఆడపిల్లలకు స్కూటీలు, పేద మహిళలకు భరోసా, ఏమైందో చెప్పాలని కాంగ్రెస్ నేతలను డిమాండ్ చేశారు. ఆరోగ్యారెంటీలో ఏది అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని కొత్త రాగం ఎత్తుకున్నారని లోకల్ బాడీ ఎన్నికల తర్వాత అది ఉండదని అన్నారు. రైతు భరోసా రైతులకే కాదు కౌలు రైతులకు ఇస్తామని హామీ ఇచ్చారు వారిని ఎలా గుర్తిస్తారో ఇప్పటివరకు స్పష్టం చేయలేదు అంటే కాంగ్రెస్ వారు చెప్పే ప్రతి మాట అబద్ధమని అర్థమవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వంకాయల నారాయణరెడ్డి, షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, రంగారెడ్డి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, చేగూరు విటల్ ముదిరాజ్, మరియు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు జడ్పీటీసీలు పాల్గొన్నారు.

# పేదవాడికి అండ "సీఎం సహాయనిది"





**• 217 బాధితులకు రూ.65.87 లక్షలు పంపిణీ..**

**• ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్..**

**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్) జనవరి 6:** ప్రభుత్వం పెదవాడిని ఆర్థికంగా ఆదుకోవటానికి సిఎం సహాయనిధి (సిఎంరిలీఫ్ ఫొండ్) ఎంతో అండగా ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహబూబాబాద్, నెల్లికుదురు, గూడూరు, కేసముద్రం,ఇనుగుర్తి, మండలాలకుచెందిన 217మంది బాధితులకు 65లక్షల 87 వేల 500 రూపాయలను సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ మాట్లాడుతూ.తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచే స్తుందన్నారు. ముఖ్యంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందించడం అభినంద నియమాన్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని సీఎం సహాయనిధి పథకం, కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా నిలిచిందన్నారు.ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించే ఈ విధానం, రాష్ట్రంలోనే ప్రత్యేక మైనదని,ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వానికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. చివరిగా, ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్క సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పలాని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,అల్లం నాగేశ్వర్ రావు, చిట్టే వెంకన్న,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,మండల యూత్ అద్యక్షులు మద్ది రాజేష్,పట్టణ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీబీ దాడుల్లో తొర్రూరు సిఐ అరెస్ట్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ), జనవరి6:** రేషన్ బియ్యం పాత కేసులో తొర్రూర్ సిఐ డబ్బులు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ పరిధిలో చోటు చేసుకుంది.తొర్రూర్ పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జగదీష్ అవినీతి ఆరోపణలతో ఏసీబీకి చిక్కారు.దంతాలపల్లి మండలంలో అక్టోబర్ 2న రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకొని ఎఫ్ఐఆర్ బుక్ చేసి సీజ్ చేశారు.సీజ్ చేసిన లారీని విడిచిపెట్టేందుకు సీఐ జగదీష్,బియ్యం వ్యాపారితో మొత్తం 5 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.వ్యాపారి రెండు లక్షలు అందజేయగా, మిగతా రెండు లక్షల కోసం సీఐ మరోసారి డిమాండ్ చేశారనే ఆరోపణలు.దీంతో విసుగు చెందిన బియ్యం వ్యాపారి తన వద్ద ఉన్న ఫోన్ రికార్డింగ్ ఆధారంగా ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సోమవారం తొర్రూర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు.సీఐ జగదీష్ అవినీతి ఆరోపణలు నిర్ధారించుకున్న ఏసీబీ అధికారులు సిఐ పై కేసు నమోదు చేసి, వరంగల్ ఏసీబీ కార్యాలయానికి తరలించారు. లంచం వ్యవహారంలో ఒక పోలీస్ అధికారిని ఎసిబి అధికారులు అరెస్టు చేయడం ఒక సంచలనం కలిగించింది.




# టిఎన్జిఓఎస్ సంఘం చలో హైదరాబాద్




**తొలి అక్షరం/పెద్దపల్లి :** టిఎన్జిఓఎస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని లలితకల తోరణం లోరాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి సీతక్క , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ,ఇతర ప్రముఖులు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వచ్చే టిఎన్జిఓ ల సమక్షంలో భారీగా నిర్వహించ తలపెట్టిన వార్షిక డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కర్యక్రమంలో భాగంగా టీఎన్జీఓఎస్ సెంట్రల్ యూనియన్ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా టీ ఎన్ జి ఒ ల సంఘం అధ్యక్షుడు బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ నుండి భారీ సంఖ్యలో ఉద్యోగులు బయల్దేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిస్క సత్యనారాయణ, కోశాధికారి శ్రీనివాస్, ప్రవీణ్, మహేందర్ రెడ్డి, ఇతర సంఘ బాధ్యులు మరియు భారీ సంఖ్యలో ఉద్యగాలు ఉన్నారు.

# సి.ఎం. కప్ 2024కు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పెద్దపల్లి విద్యార్థినీ..




**తొలి అక్షరం/పెద్దపల్లి:** పల్లెల నుండి ప్రపంచ స్థాయి వరకు ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కరాటే సెలక్షన్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని డి. స్పూర్తి జిల్లాలో సెలెక్ట్ అయి డిసెంబర్ 30 నుండి జనవరి 2వ తేదీ వరకు హైదరాబాద్ యూసుఫ్ గూడా, లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని, ప్రశంస పత్రము పొందినట్లు కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. డి.స్పూర్తి ని గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి,ప్రిన్సిపల్ విజయ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న 23వ డివిజన్: కార్పొరేటర్ రాసాల వెంకటేష్



**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి,జనవరి 06:** మేయర్ తోటకూర అజయ్ కుమార్ యాదవ్ మరియు 23 డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ అనుశ్రీ కాలనీ లో పార్క్ ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్ రాసాల వెంకటేష్, కాలనీ అధ్యక్షులు బాపురెడ్డి , ప్రధాన కార్యదర్శి శేఖర్ , కోశాధికారి సురేష్ గౌడ్ , వైస్ ప్రెసిడెంట్ సంతోష్ , సీనియర్ నాయకులు కాలనీ వాసులుతదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టియు టీఎస్ కాలమానిని ఆవిష్కరణ

**తొలి అక్షరం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ దివాకర్ గవర్నమెంట్ హైస్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రత్నాకర్ రెడ్డి,మండల అధ్యక్షులు మహేశ్వర్,మండల సెక్రెటరీ శ్రీ కోటేశ్వరరావు,మండల అసోసియేట్ ప్రెసిడెంట్ శివశరణం, జిల్లా సెక్రెటరీ రాజేశం,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలం విద్యాశాఖ అన్ని రంగాలలో ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు.





## ముస్త్యాల గ్రామానికి బోర్ మంజూర్

తొలి అక్షరం/రామగిరి: పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి సింగరేణి నుండీ బోర్ మంజూర్ చేయించిన ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఐటీ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి నీళ్ల సమస్య గ్రామం లో ఉన్నందున మంత్రి వర్యులుకి తెలుపగా వెంటనే ఆర్జి 1 జిఎం కి చెప్పి బోర్ మంజుర్ చేయించడం జరిగింది.ముస్త్యాల గ్రమానికి బోర్ మంజూరు చేయించిన మంత్రి వర్యులు దుద్ది ల్ల శ్రీధర్ బాబు కి,ఆర్ జి 1 జి ఎం లలిత్ కుమార్ కి సివిల్ ఆఫీసర్ వరాప్రసాద్ కి వసంత్ కుమార్ కి రవి కి కృతజ్ఞతలు తెలుపుచున్నము. ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు,తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంటు కృష్ణ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యాదగిరి బిసి నాయకులు పోతరాజు, రాము,విజయ్,సదానందం గ్రామస్థులు రామచందర్ రాజయ్య పాల్గొన్నారు.

## అలంక్రిత సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే..



తొలి అక్షరం/సుల్తానాబాద్: సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అలంక్రిత సూపర్ మార్కెట్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన అనంతం యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం సూపర్ మార్కెట్ యాజమాన్యం ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరి పెళ్లి గూడెం గ్రామ శివారులో ఆస్తిపంజరం అవశేషాలు లభ్యం..



తొలి అక్షరం/కమలాపూర్: అనుమకొండ జిల్లా కమలాపూర్ మండల్ జూజు నూరు పల్లె గ్రామ శివారులో గుర్తుతెలియని మహిళ మృతదేహం అస్తిపంజరం అవశేషాలు లభ్యమయ్యాయి. విషయం తెలుసుకున్న కాజీపేట ఏసిపి తిరుమల్ స్థానిక కమలాపూర్ సిఐ హరికృష్ణ పోలీసు సిబ్బ ందితో కలిపి ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

తొలి అక్షరం/కురవి, జనవరి 06: సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి మండలంలో విస్తృతంగా పర్యటించారు. అయ్యగారిపల్లి గ్రామం, కురవి మండలకేంద్రంలోని జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే క్షేత్రస్థాయిలో పరిశీలించారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే ను ప్రభుత్వం సూచించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని ఎలాంటి పొరపాట్లు లేకుండా డాటా ఎంట్రీ చేయడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను వెంటవెంటనే ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని అన్నారు.కలెక్టర్ వెంట కురవి తాహసిల్దార్ సునీల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఫీజు రియేంబర్స్ మెంట్ నిధుల విడుదలపై 8న ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో బీసీ విద్యార్థుల సమర శంఖారావం

- గోడ పత్రికలను విద్యార్థులతో ఆవిష్కరిస్తున్న వరంగల్ జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



తొలి అక్షరం/నర్సంపేట, జనవరి 6: హైదరాబాద్ లోని ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద ఈనెల 8న బీసీ విద్యార్థుల సమర శంకరావం సభ గోడ పత్రికలను బీసీ సంక్షేమ సంఘం పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రోజున నర్సంపేట పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై విద్యార్థుల సమక్షంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజుమెంట్ ఫీజు రియేంబర్స్ మెంట్ బకాయిల విడుదల కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు నర్సంపేట పట్టణంలో విద్యార్థుల సమక్షంలో బీసీ విద్యార్థుల సమర శంఖారావం గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల నుండి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కోర్సులు చేస్తున్న 12 లక్షల మంది విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్పులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజుల బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయలేక పోతున్నారని అంతేకాకుండా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు కళాశాలల యాజమాన్యం విద్యార్థులను ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని వేధిస్తుండడంతో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మూడు సంవత్సరాల పాటు విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులను గోస పెట్టిందని బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి గెలిపించుకుంటే అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణి వ్యవహరిస్తూ పేద విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల బకాయిలు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చెప్పినట్లు విద్యార్థుల బకాయిలు 4 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని అదేవిధంగా బీసీ విద్యార్థుల మొత్తం ఫీజులు ప్రభుత్వమే భరించి విద్యా వైద్యాన్ని జాతీయం చేయడంతో పాటు ప్రైవేటు యూనివర్సిటీలలో సామాజిక రేషన్లు అమలు చేయాలని ప్రభుత్వానికి మరొక్కసారి గుర్తు చేయడం జరుగుతుందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఉచిత విద్య రాజ్యాంగం కల్పించిన హక్కు ఫీజు రియంబర్స్మెంట్ బడుగు విద్యార్థుల హక్కు విద్యార్థి యువతరం మేలుకో ఫీజుల బకాయిలు ఇచ్చేవరకు పూర్తి ఫీజులు అమలు చేసే వరకు కాంగ్రెస్ సర్కార్ పై సమరభేరి మోగిద్దాం అనే నినాదంతో ఈనెల 8వ తేదీన చలో హైదరాబాద్ బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభను జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బీసీ సంఘం నాయకులు బొనగాని రవీందర్, మండల కార్యదర్శి బేతి భాస్కర్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, పట్టణ యూత్ కార్యదర్శి గోపగాని నాగరాజు, గుంటుక రాజ్ కుమార్, తరిగొప్పుల ప్రవీణ్ ప్రవీణ్, దాడి మధు, శివరాత్రి శ్రీనివాస్, నాగపురి రవీందర్ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్ర రైతాంగానికి సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ), జనవరి6: రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సోమవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా,ఎన్నికల ముందు రైతు భరోసా 15వేల రూపాయలు ఇస్తా అని చెప్పి ఇప్పుడు 12వేలు ఇస్తా అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిన సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి సంఘీభావంగా ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పైన నిరసన కార్యక్రమం చేపట్టిన తొర్రూర్ మండల,పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మండల మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, తొర్రూర్ మండల మరియు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కాలు నాయక్ మాజీ కో ఆప్షన్ ఎస్కే



అంకుష్ ఫ్యాక్స్, మహిళా నాయకురాలు కల్లూరి కళావతి, డైరెక్టర్ జనార్దన్ రాజు రాయిశెట్టి ఉపేందర్, రాయిశెట్టి వెంకన్న, కర్నె నాగరాజు, గుగులోతు శంకర్, ముద్దం వీరారెడ్డి మయూరి వెంకన్న, దామోదర్ రెడ్డి, లీగల వెంకట్ రెడ్డి, మంగళంపల్లి ఆశయ, తూర్పాటి రవి, మహంకాళి భూపతి, గారు మెకానిక్ రాజు, శీలం లింగన్న, టిఆర్ఎస్వి స్టేట్ సెక్రెటరీ రాజ్ కుమార్, డిష్ శీను, టీ కు నాయక్, వీరేష్ మాచర్ల, కొండ వెంకన్న ,మాజీ సర్పంచ్ బిక్షపతి, జాటోత్ సురేష్ బొలగాని వెంకన్న బుర్రి మురళి వాసు గుండాల రంజిత్ ,దోనుక సైదులు కిన్నెర ముఖేష్ ,దీకొండ శ్రీనివాస్ ,రాంబాబు తొర్రూర్ బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలి

- బీసీలను భుజాలకి ఎత్తుకున్న పార్టీ.. భారతీయ జనతా పార్టీ
- బిజెపి పరకాల నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ కాళీ ప్రసాద్
- OBC జిల్లా మోర్చా అధ్యక్షులు,పరకాల 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(డాక్టర్ పి.సైదులు), జనవరి5: స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు దాటిన బీసీలు రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి నోచుకోకపోవడానికి కాంగ్రెస్ పార్టీ మొదటి ముద్దాయి అని, దశాబ్దాలు దాటిన బీసీలకు జనాభా ధామాషా ప్రకారం బీసీల వాటా, హక్కులు రావటం లేదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్ కల్పించి చిత్తశుద్ధి చాటుకోవాలని భారతీయ జనతా పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ కాళీ ప్రసాద్ అన్నారు. సోమవారం హనుమకొండ




హంటర్ రోడ్ లోని వేద కాన్ఫరెన్స్ హాల్ లోని బిజెపి కార్యాలయంలో ఓబిసి జిల్లా మోర్చా అధ్యక్షులు,పరకాల 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ..బీసీలకు తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సమగ్ర కుల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కు బీసీ రిజ ర్వేషన్లు పెంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. బీసీ డిక్లరే షన్ ప్రభుత్వానికి గుర్తు చేయడా నికి ప్రభుత్వం పైన నిరంతరం ఒత్తిడి పెంచడానికి మా పోరు ఆపేది లేదన్నారు. కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% అమలు చేసే వరకు మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రాలలో, రాష్ట్ర రాజధానిలో నిరసనలు ముమ్మరం చేసి, రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిపిస్తామన్నారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలన్నారు. ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోనే బీసీ డిక్లరేషన్ అమలు చేస్తానని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని విమర్శించారు. ఇప్పటికైనా బీసీల హక్కును, బీసీల వాటను బీసీలకు అందించి, చిత్తశుద్ధి నిరూపించు కోవాలన్నారు. సమావేశంలో బిజెపి, ఓ బి సి రాష్ట్ర, జిల్లా నాయ కులు కత్తుల అనిల్ యాదవ్, ఉప్పు రాజు, బూరా వెంకటేశ్వర్లు, సువర్ణ లత, సులోచన, శోభన్, సురేష్‌లు పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్‌ను ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(డాక్టర్ పి.సైదులు), జనవరి5: హన్మకొండలో చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు పాల్గొని ప్రారంభించారు. హన్మకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థుల చేత మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపి కవిత, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, తెలంగాణ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రతిజ్ఞ చేయించారు. ఉన్నతాధికారులు, అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బహిరంగ ప్రదేశాలలో చెత్తను కాల్చడం నిషేధం

- బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కమిషనర్



**తొలి అక్షరం/మేడ్చల్, జనవరి 06:** బోడుప్పల్ పట్టణంలో బహిరంగ ప్రదేశాలలో చెత్త కాల్చివేస్తే 5000/- రూపాయలు జరిమానా విధించడం మరియు చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కమిషనర్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్. జి . రామలింగం,మేనేజర్ నాగేంద్రబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవి, టౌన్ ప్లానింగ్ సూపర్వైసర్ కావ్య, శ్రీనివాస్ రెడ్డి ఆర్.ఐ( సీనియర్ అసిస్టెంట్ )మరియు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్స్ బి. నారాయణ రెడ్డి, ఎం. కమలాకర్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, తెలంగాణ ప్రభుత్వ గోడపత్రికను విడుదల చేశారు.

# ఆర్జీ 2 ఓసీపీ-3ని సందర్శించిన డైరెక్టర్ (పా) జి వెంకటేశ్వర్ రెడ్డి





**తొలి అక్షరం/8ఇంక్లైన్ కాలనీ:** ఈ రోజు ఉదయం ఆర్జీ 2 ఏరియా లోఆకస్మిక తనిఖీ చేసిన డైరెక్టర్ "పా" గత నెలలో స్ట్రక్చర్ కమిటీ మీటింగ్లో సింగరేణి క్యాంటీన్ లలో నాణ్యమైన ఆహారం ఇవ్వకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని నాణ్యమైన ఆహారాన్ని అందించాలని డిమాండ్ మేరకు డైరెక్టర్ (పా) m ఆర్జి-1 జి ఎం లలిత్ సందర్శించి ఓ సి పి త్రి క్యాంటీన్లో నాణ్యతను తనిఖీ చేయడం జరిగింది అక్కడ ఉన్న కార్మికులతో మాట్లాడి క్యాంటీన్లో నాణ్యత పై అసంతృప్తిగా సంబంధిత అధికారులను మందలించడం జరిగింది, అనంతరం ఓసిపిత్రి వివ్ పాయింట్ ద్వారా ప్రాజెక్టు నీ పరిశీలించడం జరిగింది ,వారికి అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి శ్యామ్సన్ గారు ఓసీపీ 3 లో రోడ్స్ సరిగా లేవని కొత్త గ్రేడర్స్ కావాలని అలాగే పైలట్ క్వారీ లో మంటలను అదుపు చేయాలని , సర్ఫేస్లో పాంట్స్ ఏర్పాటు చేసి ఫైర్ కోల్ ను దంపు చేసి తడిపిన తర్వాతనే సిహెచ్పి ఫీడర్స్ లో పోయాలని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి మోట పలుకుల మహేందర్ గారు, రవీందర్, టి సాంబశివరావు , మెన్స్ కమిటీ ,సేఫ్టీ కమిటీ, క్యాంటీన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు

# యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ ...

- యోగా నిత్యజీవితంలో ఓ భాగం కావాలి...
- యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర....

**తొలి అక్షరం/కరీంనగర్ , 06జనవరి:** యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ లాంటిదని, యోగ మనసు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురావడంపై దృష్టి పెడుతుందని , ఆరోగ్యకరమైన జీవనానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలని యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర అన్నారు. మాధవ సేవ సమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా యోగా విశిష్టతను తెలియజేసి , ఆసనాలు, ప్రాణాయామం ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘచాలక్ రమణాచారి , మాధవ సేవ సమితి అధ్యక్షులు యెలంకి హన్మంతరావు . సమితి సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ పాల్గొన్నారు.

# అత్యధిక సర్క్యులేషన్‌తో పాఠకాదరణ పొందిన పత్రికగా తొలి అక్షరం

- సమాజాన్ని చైతన్యం పరచడంలో జర్నలిస్టులది ముఖ్య పాత్ర
- విశ్లేషణ సామర్థ్యం ఉన్న యువతకు సరైన వేదిక జర్నలిజం
- టివైజేఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పివి.ప్రభాకర్ రావు
- ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు
- టివైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.తనుగుల జితేంద్రరావు
- ఘనంగా తొలి అక్షరం ఎడిటర్ పి.సైదులు ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(డాక్టర్ పి.సైదులు), జనవరి5:** తెలుగునాట అత్యధిక సర్క్యులేషన్‌తో పాఠకాదరణ పొందిన పత్రికగా తొలి అక్షరం తెలుగు దినపత్రిక ముందుకెళ్తుందని టివైజేఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పివి.ప్రభాకర్ రావు కొనియాడారు.తొలి అక్షరం తెలుగు దినపత్రిక ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్ పివీ ప్రభాకర్ రావు స్థానిక కార్యాలయంలో తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు సారథ్యంలో తొలి అక్షరం ప్రథమ వార్షికోత్సవాన్ని వర్కింగ్ జర్నలిస్టులతో అత్యంత రమణీయంగా వైభవోపేతంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా టివైజేఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పివి.ప్రభాకర్ రావు,ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు,టివైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్.తనుగుల జితేంద్రరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సంధ్బంగా టివైజేఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పివి.ప్రభాకర్ రావు మాట్లాడుతూ...జర్నలిజంలో ప్రజాదరణ పొందాలంటే నీతి నిజాయితీతో ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరవేస్తూ పరిష్కరించడంలో జర్నలిస్టులు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. అలాగే జర్నలిజం కత్తిమీద సాము లాంటిదని పేర్కొన్నారు. అనంతరం ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరికి అవసరమైన సమాచారాన్ని అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమాజాన్ని చైతన్యం చేయడంలో నేటి జర్నలిస్టులు ముఖ్యపాత్ర వహిస్తున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో టివైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్.తనుగుల జితేంద్రరావు మాట్లాడుతూ...సామాజిక స్పృహ విశ్లేషణ సామర్థ్యం ఉత్సాహంతో దూసుకుపోయే స్వభావం ఉండే యువతకు సరైన మార్గం జర్నలిజం అని అన్నారు. ఈ సంధ్బంగా తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు మాట్లాడుతూ... తొలి అక్షరం కుటుంబ సభ్యులకు,ప్రజలకు,పాఠకులకు తొలి అక్షరం ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తొలి అక్షరం రాష్ట బ్యూరో -తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ, మహబూబాబాద్ జిల్లా బ్యూరో కారంపూడి వెంకటేశ్వర్లు, పెద్దవంగర మండల రిపోర్టర్ గుల్లపెల్లి సదానందం, నర్సంపేట డివిజన్ రిపోర్టర్ మాధారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి అక్షరం తెలుగు దినపత్రిక ప్రథమ వార్షికోత్సవ వేడుకలు







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి6:** జర్నలిజం రంగంలో అగ్రగామిగా నిలుస్తున్న తొలి అక్షరం తెగులు దినపత్రిక ప్రథమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు.తొలి అక్షరం దినపత్రిక ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.ముఖ్యంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో పేపర్ విజయం ప్రభావాన్ని హైలైట్ చేస్తూ ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది.ఈ వేడుకకు ముఖ్య అతిథి ఛాంబర్స్ కమిటీ టీవైజేఎఫ్ పివి గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్,దివంగత భారతరత్న పి.వి నరసింహా రావు తనయుడు పి.వి. ప్రభాకర్ రావు హాజరయ్యారు. అదేవిధంగా హాజరైన ఎఫ్ఎల్డిఏ,మీరా సంగీత మండలి జాతీయ అధ్యక్షుడు పింగిళి వెంకటేశ్వర్ రావు,తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు జితేందర్ రావు తనుగుల పాల్గొన్నారు.ఈ సందర్భగా తొలి అక్షరం పేపర్ ఎడిటర్ పస్తం సైదులు మాట్లాడుతూ...తమ బృంద సభ్యులకు, పాఠకులకు, శ్రేయోభిలాషులకు ఎనలేని మద్దతునిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మైలురాయిని చేరుకున్నందుకు సంతోషిస్తున్నామనీ అన్నారు.ప్రభావవంతమైన వార్తలను అందించే తమ మిషన్‌ను కొనసాగించడానికి వారు ఎదురుచూస్తున్నాము అని తెలిపారు.గత సంవత్సరంలో దాని అద్భుతమైన పురోగతిని వివరించాడు.వేగంగా మారుతున్న మీడియా ల్యాండ్‌స్కేప్‌లో సంబంధితంగా ప్రభావవంతంగా ఉండటంపై దృష్టి సారించి,నాణ్యమైన జర్నలిజం పట్ల బృందం తన నిబద్ధతను కొనసాగిస్తుందని ఆయన నొక్కి చెప్పారు.ముఖ్య అతిథి పీవీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ....డాక్టర్ పస్తం సైదులు అతని బృందాన్ని వారి విజయాలను పీవీ ప్రభాకర్ రావుఅభినందించారు.భవిష్యత్తులో మరింత గొప్ప విజయాన్ని సాధించే అవకాశాలను ఎత్తిచూపుతూ, వారి పరిధిని ప్రచురణలను మరింత విస్తరించుకోవాలని ఆయన వారిని ప్రోత్సహించారు. పేపర్ ప్రొఫైల్‌ను జర్నలిజం రంగానికి దాని సహకారాన్ని పెంచడం కొనసాగించడం ప్రాముఖ్యతను కూడా అతను నొక్కి చెప్పాడు.జర్నలిజం కమ్యూనిటీలో తొలి అక్షరం కి పెరుగుతున్న ప్రభావాన్ని బలమైన పునాదిని మరింత పటిష్టం చేస్తూ హాజరైన వారి నుండి శుభాకాంక్షలతో ఈవెంట్ ముగిసింది.పేపర్ ముందుకు సాగుతున్న కొద్దీ, తెలంగాణా ,ఆంధ్రప్రదేశ్లో వెలుపల ఉన్న మీడియా స్కేప్‌లో గణనీయమైన ప్రభావాన్ని చూపడం కొనసాగించడానికి సిద్ధంగా ఉంది.